ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
తూర్పుగోదావరి

16
మంగళవారం 4 జూన్ 2019

# పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా బోధన ఉండాలి

## ప్రొఫెసర్ జీవీఎస్ఆర్ దీక్షితులు

**జేఎన్టీయూకే, జూన్ 3:** పరిశ్రమలకు అనుగుణంగా పాఠ్యాంశాలను రూపకల్పన చేసి విద్యార్థుల నైపుణ్యాలను పెంపొందించగలిగితే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని జేఎన్టీయూకే ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ సెంటర్ డైరెక్టర్ ప్రొఫెసర్ జీవీఎస్ఆర్ దీక్షితులు తెలిపారు. వర్సిటీలో పెట్రోలియం, పెట్రోకెమికల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో డౌన్‌స్ట్రీమ్ ప్రాసెసింగ్ ఆఫ్ ఆయిల్, గ్యాస్, పెట్రోలియం రిఫైనింగ్ అనే అంశంపై ఈ నెల 8 వరకు నిర్వహించనున్న ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా దీక్షితులు మాట్లాడుతూ ప్రయోగశాలల్లో విద్యార్థులు రోజులో 40 శాతం సమయాన్ని కేటాయించాలన్నారు. కార్యక్రమంలో ఫ్యాకల్టీ సమన్వయకర్తలు, వర్సిటీ అనుబంధ కళాశాలల అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా దీక్షితులు, గౌరవ అతిథిగా యూసీఈకే ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సుబ్బారావు, పెట్రోలియం కోర్సుల ప్రోగ్రాం డైరెక్టర్ ప్రొఫెసర్ కె.వీ రావు, ఎంఆర్‌పీఎల్ మాజీ ఎండీ రాజామణి పాల్గొనగా డాక్టర్ లింగరాజు వర్క్‌షాప్‌కు అధ్యక్షత వహించారు.



మాట్లాడుతున్న డైరెక్టర్ జీవీఎస్ఆర్ దీక్షితులు